మాట్లాడుతున్న బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు శ్రీకాంత్‌గౌడ్

సమస్యల నిలయాలు గురుకులాలు

బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు శ్రీకాంత్

వేములవాడ, డిసెంబర్ 1 : గురుకులాలు సమస్యల నిలయాలుగా మారాయని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు వెంగళ శ్రీకాంత్ గౌడ్ ఆరోపించారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని గురుకుల పాఠశాలలో, కళాశాలలో ఆయన విద్యార్థి విభాగం నాయకులతో కలిసి సమస్యలపై అధ్యయనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 889 మంది విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురయ్యారన్నారు. ఇప్పటివరకు గురుకుల విద్యార్థులు 49 మంది మృతి చెందగా, 28 మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల విద్యాసంస్థల్లో వంటగదులు పూర్తి అధ్వానంగా ఉన్నాయని, కనీస పర్యవేక్షణ లేకుండా ఉందని ఆరోపించారు. సరైన నీటి వసతి లేకపోవడంతో విద్యార్థులకు చర్మ సంబంధిత వ్యాధులు వచ్చి ఇబ్బంది పడుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు వివరించారన్నారు. చలికాలం కనీసం వేడి నీళ్లుకూడా స్నానానికి ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సేకరించిన సమస్యలను బీఆర్ఎస్ గురుకుల అధ్యయన కమిటీ రాష్ట్ర కమిటీ చైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు అందజేస్తామని వారు తెలిపారు. విద్యార్థుల సమస్యలను తెలియజేసేందుకు టోల్ ఫ్రీ నంబర్‌ను కూడా అందించామన్నారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు అనిల్, ప్రేమ్‌చారి, పర్వేజ్, సందీప్ ఉన్నారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

క్యూలైన్‌లో నిలబడ్డ భక్తులు

వేములవాడ టౌన్, డిసెంబర్ 1 : వేములవాడ రాజన్న ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ధర్మగుండంలో భక్తులు స్నానాలు చేసి, స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులు దీపారాధనలు చేశారు. రాజన్నను దాదాపు 25 వేలకు పైగా భక్తులు దర్శించున్నారని, వివిధ ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు రూ. 14 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అలాగే కార్తీకమాసం చివరి రోజు సందర్భంగా రాత్రి రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్‌పై సామూహిక కార్తీక దీపోత్సవం కనుల పండవలా నిర్వహించారు. భాగంగా ఆలయ ఏఈవో శ్రవణ్‌కుమార్, జీ అశోక్ జ్యోతి ప్రజ్వలన చేశారు.

రాజన్నను దర్శించుకున్న ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్

వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రముఖ సినీనటుడు శ్రీకాంత్, నటుడు చంద్రకాంత్, నిర్మాత విజయ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కోడెమొక్కు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు, ఆలయ ఏఈవో శ్రవణ్ స్వామి వారికి శేషవస్త్రం కప్పి, ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ ఏఈవో జీ అశోక్, ఆలయ పర్యవేక్షకుడు వరి నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ శివసాయి, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి తదితరులు ఉన్నారు.

రాజన్నను దర్శించుకోవడం ఆనందంగా ఉంది

రాజన్నను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ప్రముఖ నటుడు శ్రీకాంత్ అన్నారు. రాజన్నను దర్శించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఇక్కడికి రావడం ఇదే మొదటి సారని, కార్తీకమాసం చివరి రోజు రాజన్నను దర్శించుకోవడం, ఈ మాసంలో మొత్తం ఉపవాసం ఉన్నానని తెలిపారు.

స్వామివారి ప్రసాదాన్ని అందజేస్తున్న ఆలయ ఏఈవో శ్రవణ్

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 1: తిమ్మాపూర్ నుంచి వెంకటాపూర్ వరకు కామారెడ్డి– కరీంనగర్ ప్రధాన రహదారిపై పలు ప్రమాదాలు జరిగిన దరిమిలా మండలంలోని వర్తక, వ్యాపార సంఘం వారు స్పందించిన తీరు బాగుందని సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆదివారం వర్తక వ్యాపార సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి– కరీంనగర్ ప్రధాన రహదారిపై మండలంలోని పలు కూడల్లు, పెట్రోలు బంకులు, యూటర్న్ వద్ద ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను పరిశీలించి, మాట్లాడారు. వాహనదారులు సైతం రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. ఇక్కడ ఎస్ఐ రమాకాంత్, వ్యాపారస్తులు ఉన్నారు.

గంజాయి పట్టివేత

బోయినపల్లి, డిసెంబర్ 1: మండలంలోని మరలపేట గ్రామ శివారులో గంజా యి అమ్ముతున్నారని సమాచారం మేరకు .. బోయినపల్లి, సిరిసిల్ల సీసీఎస్ పోలీసుల ఆధ్వర్యంలో రెక్కి నిర్వహించగా ముగ్గురు వ్యక్తులు 21 గ్రాముల గంజాయి యుక్తంగా దొరికినట్లు ఎస్ఐ పృథ్వీధర్‌గౌడ్ తెలిపారు. అట్టి వ్యక్తులను ఇద్దరు పంచుల సమక్షంలో విచారించగా, వారు సిరిసిల్లలో గుర్తుతెలియని వ్యక్తుల నుంచి గంజాయి కొనుక్కొని గంగాధర చుట్టుపక్కల ఫ్యాక్టరీలలోని వ్యక్తులకు అమ్మడానికి వచ్చినామని తెలిపినారని, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 21 గ్రాముల గంజాయిని పంచల సమక్షంలో సీజ్ చేసి పీఎస్‌కు తీసుకువచ్చి అట్టి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 1 : బొప్పాపూర్ శివారులోని సత్తె ఫీరీల దర్గా వద్ద టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి ఎస్ఐ రమాకాంత్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఓ వ్యక్తిని అనుమానించి వాహనాన్ని తనిఖీ చేయగా, గంజాయి విక్రేతగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ అందించిన వివ రాల ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన అబ్దుల్ బాసిత్ గుర్తు తెలియని వారి వద్ద గంజాయిని కొనుగోలు చేసి, తాను కొంత తాగి ఆదివారం తన స్కూటీలో గం జాయిని తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. అతడి వద్ద రూ. 4వేల విలువ చేసే 80 గ్రాముల గంజాయి దొరకగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రతి కార్మికుడికి రూ. 5వేల పింఛన్ ఇవ్వాలి

వేములవాడ , డిసెంబర్ 1 : భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న 55 ఏండ్లు నిండిన ప్రతి కార్మికుడికి రూ. 5 వేల పింఛన్ ప్రభుత్వం ఇవ్వాలని ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు. ఆదివారం వేములవాడ పట్టణంలో సుతారి, భవన నిర్మాణ కార్మికుల సంఘం సమావేశం అనంతరం ఆ యన మాట్లాడారు. పాత విధానంలోనే కార్మికులకు కార్డులను అందజేయాలన్నారు. తోట వెంకటేశం, రామతీర్థపు రవి, రమేశ్, బండారు దేవయ్య, దేవరాజు ఉన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- తెలంగాణ రాష్ట్ర ఏడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ మురళీ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ మురళి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

ఇల్లంతకుంట, డిసెంబర్ 1 : విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. ఆదివారం మండలంలోని ఎస్సీ బాలుర వసతి గృహం, గురుకుల పాఠశాల, గాలిపెల్లిలోని బీసీ బాలుర వసతి గృహాన్ని వారు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకొవాలన్నారు. పరిశరాలు శుభ్రంగా ఉండేలా అధికారులు చూడాలన్నారు. విద్యార్థులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోటీ పరీక్షల్లో రానించేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించాలని చూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేశ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్, అధికారులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట : ప్రభుత్వ విప్ ఆది

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి, డిసెంబర్ 1 : ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య పాల్గొన్నారు.

ఘనంగా దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ

ఇల్లంతకుంట, డిసెంబర్ 1 : మండలంలోని పొత్తూరులో కుర్మ సంఘం ఆవరణ లో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ, ఐపీఎస్ అధికారి రాహుల్ హెగ్డే, తుల ఉమ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొడ్డి కొ మురయ్య స్ఫూర్తితో కొల్ల కురుమలు ముందుకు సాగాలన్నారు. కొల్ల కురుమలు అన్ని రంగాలో ముందుకు రావాలన్నారు. విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన పోలే శ్రీనివాస్‌ను అభినందించారు. అనంతరం గ్రామంలో ప్రకృతి రిసార్ట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై కళాత్మక అవగాహన

డాక్టర్ రాణిప్రసాద్ చిత్రాలను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో వసంతరావు

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 1: సాహితీవేత్త కందేపి రాణిప్రసాద్ తన వంతు బాధ్యతగా కళాత్మక చిత్రాలతో అవగాన ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీ యమని డీఎంహెచ్‌వో వసంతరావు అన్నారు. ఈ మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాణిప్రసాద్ పప్పు దినుసులు వినియోగించి ఎయిడ్స్ నివారణకు సంబంధించిన చిత్రాలను రూపొందించారు. ఆదివారం స్థానిక సృజన్ చిల్డ్రన్ దవాఖానలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను డీఎంహెచ్‌వో ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి, మాట్లాడారు. సాహితీవేత్తగా రచన రంగంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ కందేపి ప్రసాద్‌రావు, డాక్టర్ స్వాప్నిక్, హాస్పిటల్ మేనేజర్ సృజన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పాఠశాలలో సమావేశమైన పూర్వవిద్యార్థులు

కోనరావుపేట, డిసెంబర్ 1: మండలంలోని కొలనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995–96లో 7వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 ఏళ్లు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా జరుపుకున్నారు. ముందుగా ఆనాటి గురువులను సన్మానించారు. అనంతరం ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులు లక్ష్మణ్, సత్యనారాయణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌కు సన్మానం

కోనరావుపేట, డిసెంబర్ 1: నిజామాబాద్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి ప్రభాకర్‌గౌడ్‌ను ఇటీవల నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియామకం కాగా , మాజీ సర్పంచ్ మాట్ల అశోక్, నేతలు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. నేతలు కొమ్ము దేవయ్య, బొర్రస్వామి, తాళ్లపల్లి జీవన్, దేవయ్య, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

గంభీరావుపేట, డిసెంబర్ 1: మండలంలోని రాజేశ్వర్‌రావునగర్ కాలనీలో చెల్లా రమేశ్ ఇటీవల మృతి చెదాడు. విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ. 40 వేలు ఆర్థిక సాయం అందించారు.

మాలల సింహగర్జనకు తరలిన నాయకులు

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 1: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల నుంచి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన మాలల సింహగర్జకు భారీగా తరలివెళ్లారు. ఆదివారం ఆ సంఘం నాయకులు బయలు దేరే ముందు మాట్లాడుతూ తమ పోరాటం ఎవరికీ వ్యతిరేకమైంది కాదని తమ అస్తిత్వం కోల్పోయేలా పాలక పక్షా లు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకేనన్నారు. ఇక్కడ ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎడ్ల సందీప్, నాయకులు రేసు శంకర్, గడ్డం జితేందర్, లింగాల దాసు, బుర్క దర్మేందర్, కొప్పెలి రమేశ్, కొత్త బాబు, కొప్పెలి నర్సయ్య, రేసు జగన్ తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట : తరలివెళ్తున్న మాల సంఘం సభ్యులు

చందుర్తి, డిసెంబర్ 1 : హైదరాబాదులో ఆదివారం నిర్వహిస్తున్న మాలల సింహగర్జనకు చందుర్తి మండలం నుంచి మాల మహానాడు సంఘం నాయకులు తరలి వెళ్లారు. సంఘం నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమానికి అండగా నిలవాలన్నారు. తరలి వెళ్లిన వారిలో నాయకులు బత్తుల కమలాకర్, బత్తుల ఉదయ్, ప్రభాకర్, మహిళలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కోనరావుపేట, డిసెంబర్ 1 : అజాగ్రత్తతో బైక్ నడుపుతూ ప్రమాదానికి గురైన వ్యక్తి తీవ్ర గాయాలై ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని ధర్మారంలో జరిగింది. పోలీసులు ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణం లోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన షేక్ షహబాజ్ (22), నక్క ప్రశాంత్ యువకులు పని కోసం బైక్‌పై వీర్నపల్లికి వెళ్లారు. తిరిగి సిరిసిల్లకు ప్రయాణం కాగా, ధర్మారం గ్రామంలోని దర్గా వద్ద అదే గ్రామానికి చెందిన జవ్వాజీ మల్లయ్య గీత కార్మికుడు రోజు వారీగా కల్లు గీసేందుకు మోపెడ్ వాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో యువకులు మల్లయ్య వాహనాన్ని వెనక నుంచి ఢీకొట్టారు. మల్లయ్య అక్కడే పడిపోగా, ఇద్దరు యువకులు టీ ఫైబర్ రాయిని బలంగా ఢీకొన్నారు. షహబాజ్‌కు తలకు తీవ్రగాయాలు కాగా, మరో యువకుడి, మల్ల య్యకు గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిని సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించారు. షహబాజ్ చికిత్స అందేలోపే మృతిచెందగా, మల్లయ్య తీవ్ర గాయాలతో దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి వివరాలను సేకరించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసి, దర్యా ప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాధిత కుటుంబానికి సాయం

వేములవాడ, డిసెంబర్ 1 : వేములవాడ పట్టణానికి చెందిన విద్యార్థి శ్రీ చర ణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రూ. 5 లక్షల సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బింగి మహేశ్, ఏఎంసీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేశ్, నాయకులు కొమురయ్య, రాజు ఉన్నారు.

షుగర్ పరీక్షలు

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 1 : గొల్లపల్లిలోని బస్టాండ్ ఆవరణలో లయన్స్‌క్లబ్ ఆధ్వ ర్యంలో ఆదివారం 153 మందికి షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఇందు లో 8 మందికి షుగర్ ఉన్నట్లు గుర్తించి దవాఖానకు రిఫర్ చేశారు. ఇక్కడ క్లబ్ సభ్యులు నాయిని భాస్కర్‌రెడ్డి, పయ్యావుల రామచంద్రం, బోయిని మహాదేవ్, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, పాటి దేవయ్య, పెంజర్ల దేవయ్య, మద్ది వేణి లక్ష్మణ్, పెంజర్ల రవి, దేవేందర్‌రెడ్డి, గొర్రె మల్లేశ్ ఉన్నారు.

బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్‌గా నాగభూషణం

గంభీరావుపేట, డిసెంబర్ 1 : మండలంలోని నాగంపేటకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు మేర్గు నాగభూషణం బీసీ రాజ్యాధికార సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్‌గా ఆదివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ గా నియమింపబడిన నాగ భూషణం రాష్ట్ర అధ్యక్షుడు సురేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచితంగా ఆరోగ్య పరీక్షలు

వేములవాడ రూరల్, డిసెంబర్ 1 : వేములవాడ మండలం చీర్లవంచ గ్రామంలో కరీంనగర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మానవాడ శంకర్ మాట్లాడుతూ మధు మేహం బీసీ ఉన్న వ్యక్తులకు ఉచిత సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఉదయం పూట నడక, మితి అహారం తాజా కూరగాయాలు ఆకుకూరలు భూజిం చాలన్నా రు. మద్యపానం ధూమపానం మానేయాలని, వ్యాయం చేయాలని సూ చించా రు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించారు. లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాములు, వనపర్తి వెంకటేశం గ్రామస్తులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం


బహుమతులు ప్రదానం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కళ

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 1 : ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆది వారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో 'మన వంట గది–మన బాధ్యత' వంటల పోటీలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ విజేతలకు బహుమతులను ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లావణ్య, ఏఎంసీ చైర్మన్ వెలుముల స్వరూప, ఎల్ పీజీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ మేనేజర్ లత పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణ ర్యాలీ

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 1: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. దీనిలో బాగంగా స్థానిక అంబే ద్కర్ చౌక్ నుంచి గాంధీ చౌక్ వరకు ఎయిడ్స్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ నిర్వహించిన ర్యాలీని డిఎంహెచ్‌వో వసంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాదితో బాదపడుతున్న వారికి మద్దతుగా ప్రతి ఏటా డిసెంబర్ 1న ఎయిడ్స్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ కాశినాథ్, డాక్టర్ పెంచలయ్య, తదితరులున్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలకు కంప్యూటర్ల మంజూరు

కోనరావుపేట, డిసెంబర్ 1: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు 101 కంప్యూటర్లు మంజూరైనట్లు మండల విద్యాధికారి మురళినా యక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కో కంప్యూటర్ సుమారు రూ.20వేల విలువ కలిగిందని ఇప్పటికే పాఠశాలకు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. వాటిని ఇన్‌స్టలేషన్ చేయుటకుగాను అర్హత కలిగిన ఏజెన్సీల నుంచి ఓపెన్ టెండర్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అసక్తి గల ఏజెన్సీలు ఈనెల 2 నుంచి 6వరకు మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వలస కార్మికుల శ్రమ దోపిడీపై లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్, డిసెంబర్ 1 : తక్కువ కూలీపై ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకొచ్చి స్థానిక భవన నిర్మాణ కార్మికుల ఉపాధి దెబ్బతీస్తున్న కాంట్రాక్టర్లపై లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని లేబర్ అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సిరిసిల్ల లేబర్ అడ్డా వద్ద పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికులందరూ రేపటి నుంచి జరిగే సంతకాల సేకరణలో పాల్గొనాలని మన సంఘం ఐక్యతకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో దుర్గయ్య, దేవయ్య, బాలరాజు, నిర్మాణ రంగ కార్మికులు పాల్గొన్నారు.

మాదిగలు ఐక్యతతోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు

ముస్తాబాద్, డిసెంబర్ 1 : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం మాదిగలు ఐక్యమతంగా పోరాడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ భిక్షపతి మాదిగ పిలుపునిచ్చారు. మండలంలోని తుర్కపల్లిలో మదిగల యువజన సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం మాదిగలు ఐక్యమతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నెలలో మండల ఎమ్మార్పీఎస్ కమిటీ నిర్మాణం కోసం గ్రామాల్లో ఉన్న మాదిగలు అందరూ తరలి రావాలని పిలుపు నిచ్చాడు.

నూతన కమిటీ కార్యవర్గం

తుర్కపల్లి గ్రామ అధ్యక్షుడిగా అంకని అశోక్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా నగునూరి దుర్గాప్రసాద్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మచ్చ చంద్రయ్య మాదిగ, కార్యదర్శిగా సీహెచ్ మల్లయ్య మాదిగ, కే బాలన్న మాదిగ, జీ వెంకటేశ్ మాదిగ, సంయుక్త కార్యదర్శి ఆర్, భాను మాదిగ, కే దేవయ్య మాదిగ, వెంకటేశ్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా జే ఎల్లం మాదిగ, సీహెచ్ ఆంజనేయులు మాదిగ, భావి కాడి రాములు మాదిగలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని గీత కార్మికుడి మృతి

ముస్తాబాద్, డిసెంబర్ 1: ట్రాక్టర్, టీవీఎస్ ఎక్సల్ ఢీకొని ఒకరు మృతి చెందారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పోతుగల్ గ్రామానికి చెందిన చేపూరి కైలాసం (60) వృత్తిలో భాగంగా ఆదివారం పోతుగల్ నుంచి ఈదులు (ఈత చెట్లు) గీసేందుకు టీవీఎస్ ఎక్సల్‌పై వెళ్తున్న క్రమంలో గ్రామ శివారు మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఇటుక ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈఘటనలో కైలాసం మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య సావిత్రి, నలుగురు కొడుకులు ఉన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికులు కోరారు.

అటవీ సంపదను కాపాడుకోవాలి

కోనరావుపేట, డిసెంబర్ 1: అటవీ సంపదను కాపాడుకోనే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అటవీవాఖ రేంజ్ అధికారి ఎండీ ఖలీలొద్దీన్ అన్నారు. మండలంలోని నిమ్మపల్లి, ఏగ్లాస్‌పూర్ గ్రామాలలో అటవీ సంరక్షణ, అడవీలో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతానికి ఎవరు కూడా నిప్పు పెట్టకూడదన్నారు. అగ్ని ప్రమాదాల ద్వారా జంతువులు, వన్యప్రాణులు నశించిపోతున్నాయన్నారు. వాటిని సంరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఎఫ్ఎస్‌వో శ్రీనివాస్, అటవీశాఖ బీట్ అధికారులు సుదర్శన్, అభిషేక్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేత

వేములవాడ టౌన్, డిసెంబర్ 1 : కరాటే, తైక్వాండో మాస్టర్ అబ్దుల్ మన్నాన్ ఆధ్వర్యంలో వేములవాడలోని వివిధ పాఠశాల